# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | గురువారం | 24.10.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అముల్యం


వృక్షాల పరిరక్షణపై హైడ్రా ఫోకస్



2

## ప్రజా పాలన కాదు.. నిర్బంధ పాలన



- బీఆర్ఎస్ నేతల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా
- మాజీ మంత్రి హరీశ్ రావు



## పార్లమెంట్‌ను ముట్టడిస్తాం

- బీసీల సమస్యలు పరిష్కరించకపోతే మిలిటెంట్ పోరాటం చేస్తం
- జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి
- పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, కులగణన చేయాలని డిమాండ్
- లేకపోతే బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వార్నింగ్
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

2



2

## గంగవ్వపై కేసు

యూట్యూబర్ రాజుపై కూడా..

- చిలుకను హింసించారని ఫిర్యాదు
- రూ.25 వేలు జరిమానా



2

## రెండ్రోజులు వర్షాలు

- ఈ నెల 26, 27 తేదీల్లో వానలు పడే చాన్స్
- వాతావరణ శాఖ సూచన
- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

# బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు





- వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్న కేటీఆర్
- లేదంటే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరిక
- తాటాకు చప్పుళ్లకు భయపడ.. నోటీసులపై స్పందించిన బండి
- రాజకీయంగా ఎదుర్కోలేక ..నోటీసులా?
- నేను కూడా పంపిస్తా కాచుకో అంటూ సంజయ్ చాలెంజ్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా సాగుతున్నాయి. అధికార పీఠంపై ఉన్న కాంగ్రెస్‌పై పొలిటికల్‌పై చేయి సాధించేందుకు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల మధ్య పోటీ నడుస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. తనపై తన పార్టీపై చేసిన నిరాధార ఆరోపణలకు ఒక వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వడంతో పాటు క్షమాపణలు చెప్పకపోతే డిఫమేషన్ వేస్తానని కేటీఆర్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తనపై నిరాధార ఆరోపణలు చేశారన్నారు కేటీఆర్. అంతేకాదు తాను డ్రగ్స్ బానిస అయినట్టు.. అధికారంలో ఉన్నపుడు ఫోన్ ట్యాపింగ్ పాల్పడ్డట్టు తనపై నిరాధార ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు తన పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా ఉన్నాయని తన నోటీసులో పేర్కొన్నారు.

మిగతా 2లో..

## దస్త్రాలు పరిశీలించకుండా అఫిడవిట్ ఎలా సమర్పిస్తారు?

**ఈఎన్‌సీ తీరుపై కాళేశ్వరం కమిషన్ ఆగ్రహం**

- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈఎన్‌సీ నాగేందర్
- 3 గంటల్లో 130కి పైగా ప్రశ్నలు సంధించిన కమిషన్
- ఫ్లడ్స్ టైమ్‌లో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని ఆరా
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఎన్నిసార్లు సందర్శించారని ప్రశ్నలు
- ప్రమాదం జరగకముందే విజిట్ చేశారని తెలిపిన నాగేందర్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ బుధవారం నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియను మళ్లీ ప్రారంభించింది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. దాదాపు

మిగతా 2లో..

## భూదాన్ భూముల భాగోతం

- ముగిసిన ఐఏఎస్ అమోయ్ కుమార్ ఈడీ విచారణ
- అబ్దుల్లాపూర్‌మెట్ భూకేటాయింపుల్లో అక్రమాలు జరిగినట్లు అభియోగాలు
- ఆయన పాత్రపై కూపీ లాగిన అధికారులు
- విలువైన భూమిని అక్రమంగా ఎలా బదిలీ చేశారని ఆరా



2

## పొలిటికల్ బాంబులు పేలబోతున్నయ్

- ధరణి పోర్టల్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కీలక నేతలపై చర్యలు
- సాక్ష్యాధారాలతో ఫైళ్లన్నీ సిద్ధం
- ఎవ్వరినీ వదలం
- కక్ష సాధింపు కోసం కాదు, సాక్ష్యాధారాలతోనే చర్యలు
- సియోల్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన కామెంట్స్



2

## మైనర్ బాలికపై సీఐ అత్యాచారయత్నం!

- వరంగల్‌లో దారుణం
- పలుమార్లు లైంగిక దాడికి యత్నం
- సీఐ రవికుమార్‌పై పోక్సో కేసు నమోదు



2

## అవమానాలు పడుతున్నా..

- కాంగ్రెస్ విధానాలకు ఫిరాయింపులు వ్యతిరేకం
- బీఆర్ఎస్ నుంచి చేరిన వారిపై అనర్హత వేటు వేయాలి
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- మాది అసలైన కాంగ్రెస్ కుటుంబం ఎమ్మెల్యే సంజయ్
- కార్యకర్తలను వదులుకోం : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్
- ఫిరాయింపులపై జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం
- గంగారెడ్డి హత్య కేసుపై విచారణ జరుగుతోందని వెల్లడి



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి కోపం లేదని, ఇది తనకు సొంతిల్లు లాంటిదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని, కానీ ఇప్పుడు తన అనుభవమే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడు ఒక అశక్తుడిలా మారిపోయానని, నాలుగు నెలలుగా అవమానాలకు గురువుతున్నానని బయటపెట్టారు. నేనూ

మిగతా 2లో..

## పేదల ఇళ్లు కూల్చితే ఖబర్దార్

- సామాన్య ప్రజానీకంపై కాంగ్రెస్ దౌర్జన్యం
- వీకెండ్ వస్తే చాలు బుల్డోజర్లతో జనం వణుకుతున్నారు
- ఇళ్లు కూల్చి వారి శవాలమీదనే పరిపాలన సాగిస్తారా?
- మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

2



# దస్త్రాలు పరిశీలించకుండా అఫిడవిట్ ఎలా సమర్పిస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని, గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్‌ను క్వశ్చన్ చేసింది. పరిమితికి మించి బ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నలు వర్షం కురిపించింది.

**దాని నిబంధనలు పాటించలేదన్న ఈఎన్‌సీ..**

రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్లు తెలుస్తోంది. రామగుండం ఈఎన్‌సీ స్టేట్ అండ్ సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదన్నట్లుగా కమిషన్ ముందు చెప్పారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ ప్రశ్నించగా.. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు. గతంలో నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా ఉన్న బ్యూరోక్రాట్‌లు ఎస్‌కే జోషి, రజత్ కుమార్, స్మితా సబర్వాల్, వికాస్ రాజ్, అఫిడవిట్ సమర్పించిన మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్, ఇతరులను జస్టిస్ ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారని కమిషన్ వర్గాలు తెలిపాయి.

# మైనర్ బాలికపై సీఐ అత్యాచారయత్నం!

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

పోలీస్ కమిషనరేట్‌పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. 16ఏళ్ల మైనర్ బాలికపై సీఐ రవికుమార్ అత్యాచారయత్నం చేసినట్లు తెలుస్తోంది. హనుమకొండ పీజీఆర్ అపార్ట్మెంట్ లో ఉంటున్న సీఐ.. అదే అపార్ట్మెంట్ లో నివాసంలో ఉంటున్న మైనర్ బలికతో అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు కాజీపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి పలుమార్లు లైంగిక దాడికి యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సీఐ రవికుమార్ పై లైంగిక వేధింపులు, పోక్సో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సీఐ రవికుమార్ పరారీలో ఉన్నారు. నిందితుడు రవి కుమార్ గతంలో మామునూర్ పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేశాడు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సమాజంలో అత్యాచార ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే దారుణాలకు పాల్పడటం ఏంటని స్థానికులు, రాజకీయ నాయకులు మండిపడుతున్నారు.నిందితుడిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్నారు. కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



# గంగవ్వపై కేసు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

'మై విలేజ్ షో' ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పాపులారిటీ సంపాదించుకున్న గంగవ్వ చిక్కుల్లో పడ్డారు. ఆమెపై జగిత్యాలలో కేసు నమోదయింది. 2022 సంవత్సరం మే నెలలో తీసిన ఓ వీడియోలో ఒక చిలుకను ఉపయోగించడంపై ఫిర్యాదు రావడంతో జగిత్యాల ఎఫ్ఆర్‌వో కేసు నమోదు చేశారు.గంగవ్వతో పాటు యూట్యూబర్ రాజుపై కూడా అటవీశాఖ అధికారులు వన్యప్రాణి సంరక్షణ చట్టాల కింద కేసు నమోదు చేశారు. జగిత్యాల ఎఫ్ఆర్‌వో పద్మారావు ఈ కేసు నమోదు చేశారు. గౌతమ్ అనే జంతు సంరక్షణ కార్యకర్త చేసిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. యూట్యూబ్‌లో వ్యూస్ కోసం చిలుకను హింసించి వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించారని ఫిర్యాదుదారు పేర్కొన్నట్టు చెప్పారు. కాగా కేసు నేపథ్యంలో యూట్యూబర్ రాజు రూ.25 వేలు జరిమానా కట్టాడని వెల్లడించారు.

# పేదల ఇళ్లు కూలగొడితే ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)



రీతిలో రాజకీయ ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప నిజంగా ప్రజల ఆవేదన ఏంటో క్షేత్రస్థాయిలోకి వస్తే తెలుస్తుందన్నారు. తమ లాంటి వారు మాట్లాడితే రెచ్చగొడుతున్నారని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. మూసీలో విషతుల్యం లేని నీటిని నింపడానికి ఇళ్లు కూల్చాల్సిన పని లేదన్నారు. నదిలోకి రసాయనాలు, డ్రైనేజీ కలవకుండా ముందు ఆపాలన్నారు. ఇక్కడి పేదలను పంపించి ఆ స్థలాలను బడా మల్టీనేషనల్ కంపెనీలకు ఇవ్వాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

**25న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేద్దాం...**

ఈ నెల 25న ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు మూసీ బాధిత కుటుంబాలు తరలిరావాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రజలు కేసీఆర్‌పై విసిగిపోయి, కాంగ్రెస్ ఆశ చూపే హామీలు విని కాంగ్రెస్‌ని పట్టం కట్టి గెలిపించారని తెలిపారు.శనివారం, ఆదివారం వస్తే చాలు ఈ ప్రాంత ప్రజలు నిద్రలేకుండా భయభ్రాంతులకు గురిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల శవాల మీద నడుచుకుంటూ వెళ్లి ఇమాక్స్ లాంటి నిర్మాణాలు చేపట్టుకోవాల్సి వస్తుంది కానీ తమ గొంతులో ప్రాణం ఉండగా ఇక్కడి ఇండ్లను కూల్చనీయని ఇక్కడి ప్రజలు చెప్తున్నారని అన్నారు. బీజేపీ పార్టీ ఈ పేదలకు అండగా ఉంటుందని, ఇండ్లను కులగొట్టలనీ ప్రయత్నిస్తే ఖబర్దార్ అని వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పరంగా నేడు, రేపు మూసి పరివాహక ప్రాంతం ప్రజలను ఇండ్లను సందర్శించి, వారి మాటలను ప్రతిబింబించే విధంగా 25న ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తామన్నారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, మూసీలో మురికి నీళ్లు పారాలని తాము కోరుకోవడం లేదన్నారు. కానీ పేదల బతుకుల్లో మట్టి కొట్టి మూసీ ప్రక్షాళన చేస్తామంటూ ఊరుకునేది లేదన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే దమ్ము లేక ప్రజల దృష్టి మళ్లించి పేదల జీవితాలతో చెలగాటం ఆడే ప్రయత్నం తప్ప రేవంత్ రెడ్డికి నిజాయితీ లేదన్నారు.

# అవమానాలు పడుతున్నా..

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ నాయకుడినే అని చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీలో కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర అసంతృప్తి కలిగిస్తున్నాయని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ విధానాలకు ఫిరాయింపులు వ్యతిరేకమని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిపై అనర్హత వేటు వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఫిరాయింపులు మంచిది కాదని హైకమాండ్‌కు చెప్పానని పేర్కొన్నారు. ఇక దానిపై నిర్ణయం పార్టీ ఇష్టమేనని తెలిపారు. ఫిరాయింపులపై తన నిర్ణయం మాత్రం మారదని స్పష్టం చేశారు. ఫిరాయింపుల కారణంగా బీఆర్ఎస్ ఎవరో.. కాంగ్రెస్ ఎవరో అర్థం కావడం లేదని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అసలైన కాంగ్రెస్ నేతలు కూడా తాము కాంగ్రెస్సే అని చెప్పుకోవాల్సిన దుస్థితి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉందని తెలిపారు. ఎంఐఎంను మినహాయించినా కాంగ్రెస్ సుస్థిరంగానే ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కోరారు. పార్టీ ఫిరాయిస్తే సస్పెండ్ చేయాలని చట్టంలోనూ ఉందని గుర్తుచేశారు.

**ఈ హత్య కేసుపై విచారణ సాగుతోంది : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

ఫిరాయింపులపై జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమంటూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఫిరాయింపులు కాంగ్రెస్ పార్టీ విధానానికి వ్యతిరేకమని, బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటు వేయాల్సిందేనని సొంత పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. పార్టీలో చేరికల గురించి ఆయన మాట్లాడుతూ.. అందరితో చర్చించాకే ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్లు తెలిపారు. తమకు ప్రతి ఒక్కరూ అవసరమేనని, ఏ కార్యకర్తనూ వదులుకోమన్నారు. ఇతర పార్టీల నుంచి ప్రజాప్రతినిధులను చేర్చుకోవాలన్నది అధిష్ఠానం నిర్ణయమే అన్నారు. పెద్దల సూచన ప్రకారమే ఎమ్మెల్యేలను చేర్చుకున్నట్లు తెలిపారు. జీవన్ రెడ్డి ప్రతిష్ఠకు ఎక్కడా భంగం వాటిల్లదని హామీ ఇచ్చారు. ఆయన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు చెప్పారు. ఈ హత్య కేసుపై విచారణ సాగుతోందని, త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే తాను జీవన్ రెడ్డితో మాట్లాడానని గుర్తు చేశారు. ఆయన ఆవేదనలో ఉన్నారని, అందుకే అలా మాట్లాడుతున్నారన్నారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు పాత వారిని కలుపుకు పోవాలని సూచించారు. జగిత్యాల మాత్రమే కాదని, ఇతర ప్రాంతాల్లో కూడా కొత్త, పాత నాయకుల సమస్య ఉందన్నారు.

**మాదే అసలైన కాంగ్రెస్ కుటుంబం: సంజయ్‌కుమార్**

జగిత్యాలలో తమదే అసలైన కాంగ్రెస్ కుటుంబం అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఇదే జీవన్ రెడ్డి ఎన్టీఆర్ మంత్రి వర్గం నుంచి బయటకు వచ్చేసి నాదెండ్ల భాస్కర్‌రావు మంత్రివర్గంలో చేరి ఇంకో పార్టీతో కలవలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో తనకు అవకాశాలు రాకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాల్సి వచ్చిందని సంజయ్‌కుమార్ తెలిపారు. తాను ఇంకా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని పేర్కొన్నారు. దానికి జీవన్ రెడ్డి పదే పదే పార్టీ ఫిరాయింపులు అని మాట్లాడటం సమంజసం కాదని సూచించారు. జీవన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడుతున్నారని విమర్శించారు.

# వృక్షాల పరిరక్షణపై హైడ్రా ఫోకస్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

నగరంలో వృక్షాల పరిరక్షణతో పాటు ప్రమాదకరంగా మారిన వృక్షాలకు సంబంధించి బుధవారం హైడ్రా కార్యాలయంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, అటవీ శాఖ అధికారులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫారెస్టు విభాగాలతో జోన్లవారీ ఒక బృందాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ఈ బృందాలతో క్షేత్రస్థాయిలో వృక్షాల స్థితిపై సర్వే చేయాలని సమావేశం నిర్ణయించింది. కూలడానికి సిద్ధంగా ఉన్న వృక్షాల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు అధికారులు నిర్ణయించారు. వాల్టా (తెలంగాణ వాటర్ ల్యాండ్ అండ్ ట్రీ యాక్ట్) చట్టం అమలౌతున్న విధానాన్ని పరిశీలించాలని, ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ జరుగుతున్న తీరు, 100 శాతం వృక్షాలు బతికేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించాలని హైడ్రా కమిషనర్ సూచించారు. వృక్షాలు ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్న వాటిని గుర్తించి.. ప్రాణహాని జరగకముందే వాటిని తొలగించాలని తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా, కూలేందుకు సిద్ధంగా ఉన్న వృక్షాలను గుర్తించడం.. ప్రమాదం జరగకుండా అక్కడ తీసుకోవాల్సిన చర్యలు, ఆయా విభాగాలు అనుసరించాల్సిన బాధ్యతల గురించి చర్చించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతున్న వాటి కొమ్మలను ట్రిమ్మింగ్ చేయడం, ఇంకా ఇబ్బందిగా ఉంటే వాటిని వేరే చోటుకు తరలించి ట్రీ ప్లాంటేషన్ విధానంలో పెంచడం, వృక్షాలు తొలగించిన దగ్గర మొక్కలు నాటడం అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. విద్యుత్ తీగలకు తగులుతున్నాయని, అశాస్త్రీయంగా వృక్షాల కొమ్మలు నరకడం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. వాహనాలకు తగులుతున్నాయని ఒక వైపే కొమ్మలను తొలగించడం వల్ల వృక్షాల బ్యాలెన్సు కోల్పోయి పడిపోయే ప్రమాదముందని, కొమ్మలు తొలగించడంలో శాస్త్రీయ విధానాలను అనుసరించడం తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ సమీక్షించారు.




# బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసులు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రాష్ట్రంలో ఇప్పుడు రాజకీయాలు బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా సాగుతున్నాయి. అధికార పీఠంపై ఉన్న కాంగ్రెస్‌పై పొలిటికల్‌పై చేయి సాధించేందుకు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల మధ్య పోటీ నడుస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పరువుకు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. తనపై తన పార్టీపై చేసిన నిరాధార ఆరోపణలకు ఒక వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వడంతో పాటు క్షమాపణలు చెప్పకపోతే డిఫమేషన్ వేస్తానని కేటీఆర్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. తనపై నిరాధార ఆరోపణలు చేశారన్నారు కేటీఆర్. అంతేకాదు తాను డ్రగ్స్ బానిస అయినట్టు.. అధికారంలో ఉన్నపుడు ఫోన్ ట్యాపింగ్ పాల్పడ్డట్టు తనపై నిరాధార ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు తన పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా ఉన్నాయని తన నోటీసులో పేర్కొన్నారు. బాధ్యతయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉన్న బండి సంజయ్ చేసే వ్యాఖ్యలను ప్రజలు సీరియస్‌గా తీసుకునే అవకాశాలున్నాయి. తనపై ఎలాంటి ఆధారాలు లేకుండా.. బురద చల్లే ప్రయత్నంలో భాగంగా సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ తన నోటీసులో పేర్కొన్నారు.

**ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్‌లా...?**

కేటీఆర్ పంపించిన నోటీసులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూశానని తెలిపిన బండి సంజయ్.. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరని చెప్పుకొచ్చారు. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందన్నారు. తనపై మొదట కేటీఆరే వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించినట్టు పేర్కొన్నారు సంజయ్. అందుకు బదులుగానే తాను మాట్లాడినట్టు తెలిపారు. 'కేటీఆర్ సుద్దపూస అనుకుంటున్నాడేమో. ఆయన భాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. ఇక.. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం కూడా ముందుకు వెళతాం.' అంటూ బండి సంజయ్ సమాధానం ఇచ్చారు.

**ప్రతిష్ఠ దెబ్బ తీసే విధంగా మంత్రి వ్యాఖ్యలు...**

మంత్రి కొండా సురేఖ తన పరువు, ప్రతిష్ఠ దెబ్బ తీసే విధంగా మాట్లాడిందని కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు తెలిపారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రత్యేక కోర్టును ఈ సందర్భంగా కేటీఆర్ అభ్యర్థించారు. గత 18 ఏళ్లుగా రాజకీయ జీవితంలో తాను ఉన్నానన్నారు. అయితే ఆమె తన మాటలతో తానను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లి కోర్టులో కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిగింది. అందులోభాగంగా కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సమాజంలో తనకు మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయని.. అయితే వాటిని దిగజార్చాలానే ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసిందని కోర్టుకు కేటీఆర్ విన్నవించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సమర్పించినట్లు కోర్టుకు తెలిపారు. యూట్యూబ్ లింక్స్‌తోపాటు పేపర్ స్టేట్‌మెంట్స్ సైతం కోర్టుకు ఇచ్చానని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు.

# పొలిటికల్ బాంబులు పేలబోతున్నయ్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



దక్షిణ కొరియాలోని సియోల్ పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. టూర్ నుంచి తిరిగి రాగానే అపోజిషన్‌కు బ్రేకింగ్ న్యూస్ అంటూ షాకింగ్ హింట్ ఇచ్చారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ ట్యాపింగ్ కేసు సహా మరికొన్ని బాంబులు సిద్ధమని ప్రకటించారు. ప్రధాన నాయకులకు ఇది తప్పకుండా బిగ్ షాక్ అవుతుందని సియోల్ పర్యటన నుంచి తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచారు. ఆధారాలతో సహా అందరినీ బయటకు లాగుతామని షాకింగ్ కామెంట్స్ చేశారు. కమిషన్ రిపోర్ట్ కూడా అతి త్వరలో రాబోతోందని అన్నారు. కాగా, హైదరాబాద్‌లోని మూసీ నదిని ప్రక్షాళన అంశంపై తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లారు. ఆ దేశ రాజధానీ నగరమైన సియోల్‌లో ప్రస్తుతం మంత్రులు, అధికారుల బృందం నాలుగు రోజులుగా పర్యటిస్తోంది. అక్కడ ప్రవహిస్తున్న హాన్, చియోంగ్‌చియాన్ నదులను పరిశీలిస్తున్నారు. ఈ నదుల పునరుజ్జీవం కోసం చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు, అనుసరించిన విధానాలను తెలుసుకుంటున్నారు. అదే పద్ధతిలో తెలంగాణలో కూడా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావిస్తున్నారు.

# పార్లమెంట్‌ను ముట్టడిస్తాం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

బీసీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. బీసీలకు సామాజిక న్యాయం చేయకపోతే కేంద్రంపై మిలిటెంట్ పోరాటం చేస్తామని ప్రకటించారు.జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల నాయకులతో బుధవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యంగ సవరణ చేయాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ అంటే అంబాని, ఆధాని కాదని, దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన బహుజనులను బాగుచేయడమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నంద గోపాల్, ఉదయ్, నీల వెంకటేశ్, రాఘవ, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు.. నిర్బంధ పాలన

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు బీఆర్ఎస్ నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల అరెస్టుల పట్ల ఫైరయ్యారు. రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు పార్టీ నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్ సహా ఇతర నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులను అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయసేకరణ, ఇంతటి నిర్బంధాల మధ్య చేయడం అప్రజాస్వామికమని చెప్పారు. ప్రజాపాలన అంటూ నిర్బంధాల పాలన కొనసాగించడం సిగ్గుచేటని విరుచుకుపడ్డారు. అక్రమంగా అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులను, ప్రజా సంఘాల నేతలను, పర్యావరణవేత్తలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భూదాన్ భూముల భాగోతం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

ఐఏఎస్ అధికారి ఆమోయ్ కుమార్ ఈడీ విచారణ ముగిసింది. బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి తన న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యారు. మీడియా కంట పడకుండా ఉదయం 8గంటలకే ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్న ఆయనను.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఏడున్నర గంటలపాటు సుదీర్ఘంగా ఈడీ అధికారులు ఆమోయ్ కుమార్‌ను ప్రశ్నించారు. గతంలో రంగారెడ్డి జిల్లా భూముల కేటాయింపులో అక్రమాలు జరిగాయన్న కేసులో ఆమోయ్ కుమార్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల బదిలీపై ఈడీ విచారణ కొనసాగుతోంది. రూ. వందల కోట్ల విలువైన 42 ఎకరాల భూమిని అక్రమంగా బదిలీ చేశారని ఆమోయ్‌కుమార్‌ను ఈడీ ప్రశ్నించినట్టు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా ఆయన పనిచేశారు. ఈ మొత్తం వ్యవహారంలో అమోయ్ కుమార్ పాత్రపై నిజానిజాలు తేల్చేందుకు ఆయనను విచారించినట్లు తెలుస్తోంది.

**భూ కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు..**

అమోయ్ కుమార్‌ను ఈ నెల 19న ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఈ నెల 23న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో భూ కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై అమోయ్ కుమార్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 23న ఈడీ ముందు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో శంషాబాద్ లో 21 ఎకరాల భూమిని ప్రైవేటు పరం చేశారని, ధరణిలో లొసుగుల ఆధారంగా ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని ఆరోపణలు వచ్చాయి.

# రెండ్రోజులు వర్షాలు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణలో శని, ఆదివారాల్లో పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బలపడి తుఫానుగా మారింది. ప్రస్తుతం దానా తుఫాను వాయువ్య దిశగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని.. ప్రస్తుతం బెంగాల్‌కు ఆగ్నేయంగా 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొంది. వాయువ్య దిశగా పయనించి గురువారం తెల్లవారు జామున తీవ్ర తుఫానుగా బలపడుతుందని చెప్పింది. ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల మధ్య పూరీ, సాగర్ ద్వీపం మధ్య భిటార్కనికా, ధమరా మధ్య 24,25 తేదీల మధ్య తుఫాను తీరం దాటుందని చెప్పింది. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.ఇక రాష్ట్రంలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడుతుందని పేర్కొంది. ఇక శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.





ప్రజాభూమి



# తొర్రూర్ లో నూతన కోర్టులు ఏర్పాటు చేయాలి

**ప్రజా భూమి ప్రతినిధి, తొర్రూర్ :**

చిరకాలంగా ఉన్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు సబ్ జడ్జి కోర్టులను తొర్రూర్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ తొర్రూర్ బార్ అసోసియేషన్ ప్రథినిధులు తెలంగాణా హైకోర్టులో పోర్ట్ ఫోలియో జడ్జి జస్టీస్ సురేపల్లి నందా ని కలిసి రిప్రెసెంటేషన్ అందజేసారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలువకొలను ప్రవీణ్ రాజు, జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న, పొదకంటి యాకాంబరం, వల్లపు అయిలోని, శ్రీనివాస్, ప్రదీప్, సంఘ నాయుడు, మాదగాని నాగరాజు తదితరులు పాల్గొని నూతన కోర్టుల ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేసారు, అందుకు పోర్ట్ ఫోలియో జడ్జి సానుకూలంగా స్పందించారు.

# తొర్రూర్ టౌన్ ఫోటో అభ్యర్థుల నామినేషన్స్ స్వీకరణ

**ప్రజా భూమి ప్రతినిధి,తొర్రూర్ :**

డివిజన్ కేంద్రం లో ఉన్న వ్యాపార, వాణిజ్య వర్గాల సంస్థ ఛాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం బుధవారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఆసక్తి ఉన్న సభ్యులు నామినేషన్ లు సమర్పించినట్లు ఎన్నికల కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు. వివరాలు వెల్లడిస్తూ అధ్యక్ష పదవి కి 6గురు నామినేషన్ల ను వేసారని ఇందులో దారం ప్రసాద్, మచ్చ సురేష్,చలువాది సత్యనారాయణ, బిజ్జాల అనిల్ బిజ్జాల అశోక్ బిజ్జాల శ్రీనివాస్ లు, ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హీరాధర్, బిజ్జాల వెంకటరమణ, చకిలేలా శోభన్ బాబు, కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్, వల్లపు మధు లు నామినేషన్ లు దాఖలు చేసారని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు వనమాల నాగేశ్వర్ రావు,గోపారపు .నాగేశ్వర్ రావు, రేవూరి నర్సయ్య,, తోట శ్రీనివాస్,మన్నూర్ ఉమా వజనేపల్లి అనిల్ కుమార్ లు తెలిపారు. 25వ తేదీ సాయంత్రం 4గంల వరకు ఉపసంహారణ గడువు ఉందని అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించి ఈ నెల 28 సోమవారం రోజున ఎన్నికలు నిర్వహించను న్నట్లు తెలిపారు



# గుండ్లపల్లి లో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలి

- సుడా ఛైర్మెన్ నరేందర్ రెడ్డికి
- కాంగ్రెస్ నేతల వినతి
- సానుకూలంగా స్పందించిన నరేందర్ రెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి క్రాస్ రోడ్డు నుంచి గుండ్లపల్లి గ్రామానికి వెళ్లే హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) ను గుండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు.అంతకు ముందు వారు చైర్మన్ ను శాలువాతో సత్కరించారు. సుడా పరిధిలో ఉన్న గుండ్లపల్లి గ్రామాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వంగాని, అప్పటి సుడా చైర్మన్ గాని ఏ మాత్రం పట్టించుకోలేదని వారు తమ ఆవేదనను వెళ్లబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో గుండ్లపల్లి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడు నిర్మాణానికి 72 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని, ఈ ఈ రోడ్ పూర్తయితే ఈ మార్గంలో రద్దీ మరింత పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎక్స్ రోడ్ లో వాణిజ్య సముదాయాలు వెలిశాయని, వర్తక,వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయని వారు పేర్కొన్నారు. గుండ్లపల్లి ఎక్స్ రోడ్ నుంచి గన్నేరువరం, బెజ్జంకి, కోహెడ, తిమ్మాపూర్ మండలాలకు వెళ్లే వారికి కూడలిగా మారిందని, ఈ మార్గంలో వాహనాల రాకపోకలు జోరుగా సాగడమే కాకుండా ప్రజలకు కూడా ఈ మార్గంలో పెద్దసంఖ్యలో నిత్యం వెళుతుంటారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గుండ్లపల్లి గ్రామం నుంచి గుండ్లపల్లి క్రాస్ రోడ్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకు రోడ్డుకు ఇరువైపుల వీధి దీపాలతోపాటు కూడళ్ల వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు సుమారు 40 లక్షల రూపాయల మేరకు వ్యయం అవుతుందని వారు పేర్కొన్నారు.దుకు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామ అభివృద్ధిలో సహకరించాలని వారు కోరారు. సుడా చైర్మన్ ను కలిసిన వారిలో బేతేల్లి రాజేందర్ రెడ్డి, వంగల నరసింహారెడ్డి, వంగల సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి, రామిరెడ్డి, బి. రాజేందర్ రెడ్డి, పి. సత్యనారాయణ,ధర్మపురి శ్రీనివాస్, ప్రశాంత్, చింతల పరుశరాములు తదితరులు ఉన్నారు.

**సానుకూలంగా స్పందించిన సుడా ఛైర్మన్**

గుండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమర్పించిన వినతిపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. గుండ్లపల్లి క్రాస్ రోడ్ నుంచి గ్రామానికి వెళ్లే దారిలో వీధి దీపాలు, కూడళ్లలో హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఆయన హామీ ఇచ్చారు. అంతే కాకుండా వీటి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రెడ్డిలు అన్ని రంగాల్లో రాణించాలి..

**రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డికి రెడ్డిల ఘన సన్మానం..**

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:**



రెడ్డి సంఘం సభ్యులు సామాజిక,రాజకీయ,ఆర్థిక రంగాల్లో రాణించాలని రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డి రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయినా సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక మండల సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ సన్మాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.పోటు మల్లారెడ్డిని వారి గృహంలో మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘం అధ్యక్షులు,సభ్యులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోటు మల్లారెడ్డి మాట్లాడుతూ తనను గౌరవించి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసిన జిల్లా సంఘానికి,మండలంలోని అన్ని గ్రామాల రెడ్డి సంఘాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.రానున్న కాలంలో రెడ్ల పేదల పక్షాన ఉంటానని,వారికీ కావలసిన మౌలిక అవసరాల కోసం తన వంతు సహాయ సహకారాల అందిస్తానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రెడ్డిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,జిల్లా నాయకులు కంది తిరుపతిరెడ్డి, శ్యామాకుర సంపత్ రెడ్డి, కాలువల రాజేశ్వర్ రెడ్డి ,గునుకుల రాజేశ్వర్ రెడ్డి,పోటు సమ్మిరెడ్డి,వివిధ గ్రామాల రెడ్డి సంఘం అధ్యక్షులు పరిపాటి జయపాల్ రెడ్డి,పీచు తిరుపతిరెడ్డి,సింగిరెడ్డి స్వామిరెడ్డి, జంగా రాజిరెడ్డి,నల్లాల మధుసూదన్ రెడ్డి,కూతురు సంపత్ రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,కాటం సంజీవరెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి,వంగాల లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి,రాజిరెడ్డి,పీచు మల్లారెడ్డి,పాల్గొన్నారు.

# రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన దినసరి కూలి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ / గన్నేరువరం**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారంనాడు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు నందు ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో, కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కోతి శ్రీనివాస్ (27) పాల్గొని రక్తదానం చేసారు. అయితే చేపలు పడుతూ దినసరి కూలిగా జీవనం సాగిస్తున్న శ్రీనివాస్ తన భార్య(24) ఇద్దరు పిల్లలు కొడుకు ప్రియాన్స్ (5), కూతురు ఆద్య (1) లతో సహా కుటుంబ సమేతంగా గన్నేరువరం నుండి కరీంనగర్ పోలీసు కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి చేరుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ పోలీసు కమీషనర్ అభిషేక్ మొహంతి వారిని తన కార్యాలయానికి పిలిపించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.



సికింద్రాబాద్ జోన్ విద్యాశాఖ అధికారి డిప్యూటీ ఈవో శ్రీధర్ ని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చదువుతో పాటు క్రీడల్లోను ప్రోత్సహించాలని,రాబోయె పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు.

-ప్రజాభూమి,సికింద్రాబాద్

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వం పల్లి**

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి :**

బెజ్జంకి మండలం లోని దేవక్కపల్లి, వడ్లూరు, గూడెం, లక్ష్మీపూర్, దాచారం గ్రామాలలో బుధవారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతు సంక్షేమం కోసం పరితపిస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ లో ఇచ్చిన ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశారని, మాఫీ గాని రైతులకు కూడా త్వరలో మాఫీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సాదిక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండిపెల్లి రాజు గౌడ్, పులి సంతోష్ గౌడ్, ప్యాక్స్ డైరెక్టర్ బెజ్జంకి నరేష్ బాబు, కాంగ్రెస్ నాయకులు బైరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# సౌత్ ఇండియా ఏఓఐ కాన్ఫరెన్స్ లో గాంధీ డాక్టర్లకు పతకాల పంట

**అభినందించిన గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్**

**బన్సీలాల్ పేట్ ప్రతినిధి, ప్రజాభూమి:**

శామీర్ పేట లో మూడు రోజుల పాటు జరిగిన సౌత్ ఇండియా, తెలంగాణ స్థాయి అసోసియేషన్ ఆఫ్ ఓటోలారింగోలాజిస్ట్స్ ఆఫ్ ఇండియా(ఏఓఐ) కాన్ఫరెన్స్ లో గాంధీ మెడికల్ కాలేజీకి చెందిన పలువురు ఈఎన్టీ డాక్టర్లు పలు పతకాలను గెలుచుకున్నారు. ఈఎన్టీ డిపార్ట్ మెంట్ హెచ్ఓడీ ప్రొఫెసర్ జే.భూపేందర్ రాథోడ్ రెండు కేటగిరిల్లో రెండు గోల్డ్ మెడల్స్ ను గెలుచుకున్నారు. అలాగే ఈఎన్టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రేవతి, డా.సౌజన్య,డా. లోచన,డా.శిల్ప, డా.రమణి మానస లు పతకాలను గెలవగా, వీరందరిని మంగళవారం గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.కే.ఇందిర అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఫాజుల్ నగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిది, వేములవాడ:**

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు ప్రారంభించారు. ప్రతి రైతు తాము పండించిన ధాన్యాన్ని తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**



జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు సూచనలతో బుధవారం గన్నేరువరం మండల కేంద్రం లో గన్నేరువరం మండల అధ్యక్షులు అనుమాండ్ల మల్లేశం ,గౌరవాధ్యక్షులు న్యాత సుధాకర్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య హాజరై మాట్లాడుతూ దళితులను విడదీసే కుట్రలో రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలో భాగమే ఎస్సీ వర్గీకరణ అంశమని, దానిని తిప్పికొట్టి దళితులంతా కలిసి ఉండి రాజ్యాధికారం వైపుకు అడుగులు వేయాలనే ప్రయత్నంలో భాగమే మాలల మహాపాదయాత్రకు శ్రీకారం చుడుతున్నామని మెడి అంజయ్య అన్నారు. ఈ పాదయాత్ర ఈనెల 25న భద్రాచలంలో మొదలై 38 రోజులు 35 నియోజకవర్గాలు, 16 జిల్లాలు 1000 కిలోమీటర్లు సాగి హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 న ముగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ సమావేశానికి మాలలు, మాల అనుబంధ కులాలు ,ఉద్యోగులు, విద్యార్థులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపి ముగింపు సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి దళితుల ఐక్యతను చాటాలని ప్రతి అన్నారు. న్యాత సుధాకర్ గారు మాట్లాడుతూ ఈ తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధమని దీనికి వ్యతిరేకంగా మాలలు అనుబంధ కులాలు అందరూ ఏకమై పోరాడవలసిన అవసరం ఉన్నదని తీర్పుకు వ్యతిరేకంగా జరిగే పాదయాత్రలో గన్నేరువరం మండలంలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు అనుమాండ్ల మల్లేశం మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ గవర్నమెంట్ కోర్ట్ లను ప్రభావితం చేస్తూ రాజ్యాంగ విరుద్ధ తీర్పులు ఇప్పిస్తుందని వర్గీకరణ తీర్పు ను వ్యతిరేకస్తూ పాద యాత్రలో మాలలు అనుబంధ కులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో గన్నేరువరం గ్రామ అధ్యక్షులు న్యాత శ్రీనివాస్, నక్క అంజయ్య, న్యాత రాజేందర్, మందాల సాగర్, న్యాత రమేష్ ,చిట్కూరి అంజయ్య, న్యాత రమేష్, న్యాత యాకోబు తదితరులు పాల్గొన్నారు.



## ఈటల.. నోరు అదుపులో పెట్టుకో విప్ ఆది శ్రీనివాస్ ఫైర్

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పై వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ఈటల రాజేందర్ కాంగ్రెస్ పై అర్థం లేని విమర్శలు చేస్తున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా, రాజకీయ లబ్ది కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆది శ్రీనివాస్ చెప్పారు.

## మిల్లర్లు, దళారుల నుండి రైతులను కాపాడండి

**రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత**

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం**




రైస్ మిల్లులు ధళారులనుండి రైతులను కాపాడాలని బుధవారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నాయకులు మండల కేంద్రము లో తహశీల్దార్ ఇప్ప నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతులు కంటికి నిదుర లేకుండా, అప్పు, సప్పోచేసి, భార్య పుస్తెలు తాకట్టు పెట్టి అప్పు తెచ్చి పంటలు ఎండి పోకుండా ఆరుగాలం కష్టపడి వడ్లు పండిస్తే కష్ట నష్టాలకు ఓర్చుకొని వరికోసి ఐకేపీ, డీసీఎంఎస్, ( ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీలు ) ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామాల్లో వడ్లు కొనుగోలు కేంద్రాల్లో పోస్తే కొనుగోలు సెంటర్లలో కొత్త కొత్త టెక్నాలేజితో తయారు చేసిన వరి కోత మిషిన్ తో మట్టి లేకుండా వరి కోసి వడ్లు కొనుగోలు సెంటర్లలోకి చేస్తే వడ్లల్లో మట్టి, తాలు, దోమ చెత్త, నూకపేర్లతో, కొనుగోలు సెంటర్లలో వడ్లు లారీ లోడు చేసుకోని మిల్లుకు పోయినంక మిల్లు యజమానులు అందరూ ఏకమై ఈ వడ్లల్లో తాలు,మట్టి, దోమ నూక వున్నాయి కనుక సంచికి 4 లేదా 5 కిలోలు కటింగ్ చేస్తానే దించుకుంటామ ని, మిల్లర్ల యజమానులు వడ్లు కొనుగోలు చేసే సెంటర్ నిర్వాహకులకు ఫోను చేస్తే, నిర్వాహకులు రైతులకు మిల్లర్లు వడ్లు తీసుకుంటే లేరని చెప్తూతే రైతులు భయపడి ఏమి చేయలేక సరే అని ఏడ్చుకుంటూ చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన విధంగా సెంటర్లలో వడ్లు జోకిన వెంటనే ఎన్ని క్వింటాళ్లు అయినవి ఎన్ని డబ్బులు , వస్తాయని బిల్లు( రసీదు ) వెంటనే ఇవ్వాలని , పొలాల వద్ద దళారులు వడ్లు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు మోసపోతున్నారని,వడ్ల కొనుగోలు సెంటర్లను అధికారులు సందర్శించి రైతులకు అండగా నిలువాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్లు జోకిన వెంటనే రసీదు ఇవ్వాలని, హమాలి డబ్బులు, సంచి ఖరీదు ప్రభుత్వమే భరించాలని, తరుగు పేరుతో కటింగ్ లేకుండా తూకం వేయాలని, వర్షానికి తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు బామండ్ల రవీందర్, మాశం ఆంజనేయులు, సొల్లు ప్రభాకర్, హరీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాభూమి ప్రతినిది వేములవాడ:**

తడిచిన ప్రతి ధాన్యాపు గింజను కొనుగోలు చేసి, రైతులకు అండగా నిలిచే బాధ్యత తీసుకున్నాం.. ఆనాటి నుండి ఈనాటి వరకు రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ పార్టీనే..ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతుల సమస్యలపై, వారి కష్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న వ్యక్తి..

నిన్న కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిందని వారికి తెలియగానే వెంటనే మీరు వెళ్లి రైతులకు భరోసా కల్పించండి.. వారిలో ధైర్యం నింపండి.. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వండి అని చెప్పగానే వారి ఆదేశాల మేరకు తాము వెంటనే రావడం జరిగింది..కేవలం వట్టేములలోనే కాదు నియోజకవర్గంలో ఎక్కడ తడిసిన ధాన్యం ఉన్న దానిని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తాం..గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో తడిసిన ధాన్యానికి చిల్లి గవ్వ కూడా రైతులకు నష్ట పరిహారం అందివ్వలేదు..అలాంటి నాయకులు నేడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు..రైతన్నలారా బి.ఆర్.ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కాకండి...మీకు అండగా మేముంటాం.. తడిచిన ధాన్యంతో పాటు మీరు పండించిన ప్రతి ధాన్యపు గింజను చివరి గింజ వరకు మద్దతు ధర ఇచ్చి కొనుగులు చేస్తామని హామీ ఇస్తున్నాం..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిసె శంకర్ నాయకులు పొన్నం సత్యం, షోషల్ మీడియా గుడిసె రాజేంద్ర ప్రసాద్, ఎమిరెడ్డి నరసింహ రెడ్డి, తిరుపతి రెడ్డి, లింగ రెడ్డి, కొట్టే గంగసాగర్, భుం రెడ్డి, రంగు అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు..

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...

**5 గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..**

**ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి**



రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని,ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో కాజా మొయినుద్దీన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిలు తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,పిచుపల్లి, లంబాడిపల్లె,గాగిరెడ్డిపల్లి,రేకొండ గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ రమేష్,ఎంపీడీవో కాజా మొయినుద్దీన్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320,సాధారణ వడ్లకు 2300,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి రమ్యశ్రీ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, నాయకులు చిట్టుమల్ల రవీందర్,మాజీ ఎంపీటీసీలు చీల లక్ష్మారెడ్డి,రవీందర్ రెడ్డి, నాయకులు కలవల రాజేశ్వర్ రెడ్డి,కిష్టారెడ్డి,పీచు మల్లారెడ్డి,మంద శ్రీనివాస్,కుతుబుద్దీన్, పచ్చిమట్ల జగన్,గట్టు ప్రశాంత్,ఎండి రసూల్, బోయిని గణేష్, గ్రామపంచాయతీలో కార్యదర్శులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఉచిత చేప పిల్లల పంపిణీ

**మత్స్యకారుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం.. ఎఫ్ డిఓ ఇంచార్జ్ మంజుల..**

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి :**




మత్స్యకారుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎఫ్ డి ఓ ఇంచార్జ్ మంజుల తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రభుత్వం 100% సబ్సిడీపై అందజేస్తున్న 3540 ఎం ఎం చేప పిల్లలను మత్స్య సహకార సంఘాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ కాజా మొయినుద్దీన్, వ్యవసాయ శాఖ అధికారిని రమ్యశ్రీ, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరి రాజేశంలు హాజరై సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలోని తొమ్మిది సంఘాలకుగాను దాదాపు 5లక్షల 80వేల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.సిజినల్ ట్యాంకులకు సంబంధించి ఈ చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. సంఘాలకు ఉచిత చేపలను పంపిణీ చేసినందుకుగాను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మచ్చ కార్లు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు గుల్ల బాలయ్య,చెరుకు సంజీవ్, సభ్యులు గుళ్ళ వెంకటేశం,పిల్లి కొమురయ్య,పిల్లి శ్రీనివాస్,గూళ్ళ బాలయ్య,పిల్లి రమేష్,హనుమల్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై ఛలో కలెక్టరేట్**

**ప్రజాభూమి ప్రతినిధి, మహబూబాబాద్ :**




తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లాని, ఫీజు బకాయిల విడుదలపై అనాడు సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంద్ మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ మాట్లాడుతూ,బుధవారం ఏఐఎస్ఎఫ్ మహబూబాబాదు జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కోట్ల నుండి విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్ లో వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి మాట్లాడుతూ బంధు మహేందర్, వెలుగు శ్రావణ్. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యామాన్యాలు తమ సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మేము కళాశాలలను నడుపలేమని ఆవేదన వ్యక్తం చేస్తూ నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేకపోగా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం దేనికి సంకేతం అని అన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్దిపొందారని, కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మొద్దు నిద్రను వీడి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, త్వరలోనే ఛలో సచివాలయం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, మేక వెంకటేష్, వికాస్,చంటి,సురేందర్, రంజిత్ కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




## పోటు మల్లారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...

**కాంగ్రెస్ నాయకులు అంచలంచలుగా ఎదగాలని పిలుపు**

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డి రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన సందర్భంగా మల్లారెడ్డిని కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్ లు కాంగ్రెస్ పార్టీ తరపున శాలువాలు కప్పి ఘనంగా సన్మాంచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ సంగంలో ఉన్న అంచెలాంచులుగా ఎదగాలని,అన్ని రంగాల్లో రాణిచాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాటం సంపత్ రెడ్డి,గట్టు ప్రశాంత్,రాజిరెడ్డి, పాల్గొన్నారు.



## పారదర్శకంగా విచారణ జరిగేలా చూడండి

**అధికారులు అనే పక్షపాత ధోరణి చూపవద్దు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

ప్రజా సమస్యలపై , మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్,ని కలిసేందుకు వెల్లిన మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ ను అవమానించిన సంఘటనపై త్వరితగతిన విచారణ జరిపి తనకు తగిన న్యాయం చేయాలని కోరుతూ న్యాయవాది జక్కనపల్లి గణేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. 44వ డివిజన్ కి తన భార్యా మెండి శ్రీలత ప్రాతినిధ్యం వహిస్తుందని, అభివృద్ధి నిధుల విషయమై నగర మేయర్ సునీల్ రావుని ప్రశ్నించగా తనను సైతం అవమానించారని తెలిపారు. ఈ రెండు సంఘటనలపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని, తాము ఫిర్యాదు చేసిన వ్యక్తుల ఫోటో కాల్ దృష్టిలో పెట్టుకోకుండా, పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి నివేదిక పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ అధ్యక్షులు కుమార్, బ్రాహ్మణపల్లి యుగంధర్, మహమ్మద్ జమీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రానైట్ తవ్వకాలకు అనుమతులను రద్దు చేయాలి




**తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత**

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం గ్రామ రెవెన్యూ పరిధిలోని పల్లి బండ గ్రామంలో 402 సర్వే నెంబర్ లో గ్రానైట్ రాయి ఉన్నదని తవ్వకాలు జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని , తవ్వకాలకు అనుమతులు నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇప్ప నరేందర్ కు పలువురు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రానైట్ అనుమతులు ఇస్తే మా గ్రామం నామ రూపాలు లేకుండా పోయే ప్రమాదం ఉన్నదని పంట పొలాలు కలుషితం అయ్యే అవకాశం ఉందని, గ్రామస్తులు రోగాల బారినపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో బామండ్ల శంకర్, రేపాక బాబు,నక్క తిరుపతి యాదవ్, జాడిగెపు వినయ్, కృష్ణ కుమార్, అనిల్, కూన యాదగిరి, నవీన్, శ్రీకాంత్, కొమురయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి



**ఛలో సిరిసిల్లకు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**ప్రజాభూమి ప్రతినిధి, ముస్తాబాద్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బుధవారం జరిగిన మాదిగ,ఉప కులాల ఆత్మగౌరవ సభకు ముస్తాబాద్ నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలుపరచాలని, ఇక ముందు జరగబోయే ప్రభుత్వ నియామకలలో ఎస్సీ వర్గీకరణ అమలు పరచాలని, నేరెళ్ల దళితులపై జరిగిన దమరుకాండ కు బాధ్యులైన అధికారి,మిగతా అధికారుల డిస్మిస్ చేయాలని,బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాదిగల భూములను ప్రభుత్వ అవసరాలకు తీసుకున్న వాటికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుంచు మల్లయ్య, గుండెల్ని దేవరాములు, సుంచు రామయ్య, సాకలి రాజు, ఎడ్ల వెంకటి, నల్ల సంతోష్, కటుకూరి శ్రీనివాస్, బట్టు శ్రీకాంత్, గుట్టకాడి రాజవ్వ,ఎడ్ల ప్రమీల,నల్ల బుచ్చవ్వ,కొవ్వూరి ఎల్లవ్వ పాల్గొన్నారు.






# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**సాధనతోనే విజయాలు సొంతం**
**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్ ఫ**

సాధన చేస్తేనే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ నారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపులే గురకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 202425 జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేహదారుఢ్యానికే కాకుండా మానసిక ప్రశాంతకు, మనోల్లాసానికి దోహదపడతాయని అన్నారు.రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో యాంత్రిక జీవనం వైపు పరిగెడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దైనందిన జీవితంలో క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చన్నారు. మానసిక ప్రశాంతత, ఆరోగ్యవంతమైన జీవనానికి క్రీడలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. విద్యార్థులకు చదువు ఎంత అవసరమో, క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని చెప్పారు. క్రీడల వల్ల క్రమశిక్షణ అలవడుతుందన్నారు. క్రమశిక్షణ,పట్టుదలతో సాధన చేస్తే విజయాలను సొంతం చేసుకోవచ్చన్నారు. అయితే ఆటల్లో గెలుపు,ఓటములు సహజమేనని, ఓటమిని హుందాగా స్వీకరించాలని, ప్రతి ఓటమీ మన గెలుపు నాంది కావాలన్నారు. ఆరోగ్యకరమైన పోటీలు అవసరమేనని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మనలో నిబిఢీకృతమైన శక్తిసామర్థ్యాలు బయటకు వస్తాయన్నారు. అందుకే విద్యార్థులు వ్యాయామంతో పాటు క్రీడలకు కొంత సమయం కేటాయించడమే కాకుండా తమకు ఇష్టమున్న క్రీడల్లో సాధన చేయాలని కోరారు. ఆటపాటలతోపాటు వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులు, యువకులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. వ్యక్తిత్వ వికాసంతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తుందని ఆయన గుర్తుచేశారు. గురుకులాల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నదన్నారు.ఈ క్రీడా పోటీల్లో జిల్లాలోని 15 గురుకుల పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.అంజలీ కుమారి, పాఠశాల ప్రధానాచార్యులు సరిత, సంబంధిత అధికారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గె దామోదర్, పులి కృష్ణ, కుంట రాజేందర్ రావు ,తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్ కొండల్ రావు, ముక్కిస రత్నాకర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, నోముల అనిల్, పోలు రమేష్,రాము,మాచర్ల అంజయ్య,ఆశిక్ పాషా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

**మండల విద్యాధికారి రామయ్య**

**ప్రజాభూమి ప్రతినిధి గన్నేరువరం :**

గన్నేరువరం మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా బుధవారం మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశమును మండల విద్యాధికారి కుడిదల రామయ్య నిర్వహించినారు. విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలఉపాధ్యాయులు అందరూ ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులలో ప్రభుత్వం ఆశించిన విధంగా గుణాత్మక విద్యను అందించే విధంగా ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ మరియు ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో లిప్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని , విద్యార్థుల మార్కుల వివరాలను ఆన్లైన్లో త్వరగా నమోదు చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బెస్ట్ ప్రాక్టీస్ విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా ప్రధానోపాధ్యాయులు చూడాలని సూచించినారు. ఐదు సంవత్సరాలకు పైగా దీర్ఘకాలిక సెలవులో ఉన్న ఉపాధ్యాయులు వివరాలను అందించాలని ,పాఠశాలలో నిర్వహించాల్సిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని , ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహించాలని వారి హాజరు శాతాన్ని ఎప్పటికప్పుడు గమనించి దీర్ఘకాలికంగా అనుపస్థితిలో ఉన్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి సక్రమంగా వచ్చినట్లు చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ సమావేశంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు శారద , ప్రధానోపాధ్యాయులు మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

**పోలీసు అమరవీరుల సంస్మరనార్ధం రక్తదాన కార్యక్రమం ఏర్పాటు**
**రక్తదానం చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**



**ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి, కరీంనగర్:**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు లో రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కమీషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు కమీషనరేట్ శిక్షణ కేంద్రంలోని శిక్షణ కానిస్టేబుళ్లు సైతం ఇందులో పాల్గొన్నారన్నారు. దాదాపు 200 మంది రక్తదానం చేసారని తెలిపారు. సేకరించిన ఈ రక్తాన్ని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అందిస్తున్నామన్నారు. పోలీసులతో పాటు ప్రజలు కూడా వచ్చి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ. లక్ష్మినారాయణ , అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ , వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ , విజయ కుమార్, జాన్ రెడ్డి, స్వామి , ప్రకాష్ గౌడ్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా , శ్రీధర్ రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## చిమ్మచీకటిలో ఈత చెట్టు కింద 15 గంటలు

**ప్రజాభూమి ప్రతినిధి,కమాన్‌పూర్:**

కల్లు గీసేందుకు ఈత చెట్టు ఎక్కిన గీతకార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి 15 గంటల పాటు నరకయాతన అనుభవించిన ఘటన కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఏగోలపు నర్సయ్యగౌడ్ సోమవారం సాయంత్రం ఈత చెట్టుపై నుంచి కింద పడ్డారు. వెన్నెముక, ఇతర అవయవాలకు బలమైన గాయాలయ్యాయి. చుట్టూ దట్టమైన చెట్ల పొదలుండటం, ఎవరూ చూడకపోవడంతో నర్సయ్యగౌడ్ లేవలేని స్థితిలో అక్కడే ఉండిపోయారు. భారీ వర్షం కురవడంతో తడుస్తూ అర్తనాదాలు చేసినా ఫలితం లేకపోయింది. భార్య సరమ్మ అల్లూరులో ఉంటున్న కొడుకు ఇంటికి వెళ్లడంతో ఒంటరిగా ఉన్న నర్సయ్య ఇంటికి రాని విషయాన్ని ఎవరూ గుర్తించలేదు. రాత్రంతా వర్షానికి తడిసి చలిలో, గాయాల బాధతో విలవిలలాడారు. మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో అటువైపు వెళ్లిన గ్రామస్థులకు నర్సయ్యగౌడ్ అరుపులు వినిపించడంతో వెళ్లి చూశారు. గోదావరిఖని ఆసుపత్రికి, అక్కడి నుంచి కరీంనగర్‌కు, అనంతరం వరంగల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వెన్నెముక, పక్కటెముకలకు బలమైన గాయాలు కావడంతో నర్సయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రతి గింజనూ కొంటాం**
**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

రైతులు పండించే ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బుధవారం తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్,బాలయ్యపల్లి, మొగిలిపాలెం, పొలంపల్లి, నర్సింగపూర్, మల్లాపూర్, మన్నెంపెల్లి, పోరండ్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొంటుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయంలో ధీమాగా ఉండాలన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిందని, తరుగు పేరిట రైతులను నట్టేట ముంచిందని ఆయన విమర్శించారు. ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగా ధాన్యం కొనుగోళ్ల ఏర్పాటును



వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, ఎట్టి పరిస్థితుల్లో దళారులకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి రైతులను కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్, ఎస్.కొండల్ రావు, పోలు రాము, పోలు రమేశ్,గడ్డం రమేశ్, కొత్త తిరుపతి రెడ్డి, మాచర్ల అంజయ్య, డి.సంపత్ రెడ్డి, అలువాల కుమార్, కొత్త రాజిరెడ్డి, సిహెచ్ రవి, లింగయ్య,చిట్టి బాబు, సంపత్, మల్లేశం, యాదయ్య, ఆశిక్ పాషా, ఎస్.సమ్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బీ ఐ రూ. 20 లక్షల ఇన్స్ రెన్సు చెక్కు అందజేత




**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ ఎస్ బీ ఐ బ్యాంక్ లో మండల పరిధిలోని హన్మాజిపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రావణ్ అనే ఖాతాదారుడు బ్యాంకు లో జనరల్ ఇన్సూరెన్స్ చేయగా ఇటీవల చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోగా బుధవారం మృతుని తండ్రి వెంకటయ్యకు చెక్కును అందజేశారు . రీజనల్ మేనేజర్ ఎస్. వెంకటేష్, చీఫ్ మేనేజర్ కె. ప్రసాద్, మేనేజర్ పి. వేణు మాధవ్, పాల్గొన్నారు.

# పదవుల్లో యాదవులకు దక్కని ప్రాధాన్యం

- ఓటు బ్యాంకు గానే చూస్తున్న పార్టీలు
- నామినేటెడ్ పోస్టులపై యాదవ నేతల గురి
- తాజాగా ప్రకటించిన జాబితాలో దక్కని ప్రాధాన్యం
- యాదవులకు న్యాయం చేయాలని విన్నపం

**ప్రజాభూమి ప్రతినిధి, కోహెడ:**

యాదవులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాకే వాడుకుంటున్నారని, పదవుల్లో ప్రాధాన్యం దక్కడం లేదని యాదవ సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారుసిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ని అంబేద్కర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ..ఏ పార్టీవారైనా తమను ఓట్లు వేసే ఓటర్లుగా మాత్రమే చూస్తున్నారని,కాంగ్రెస్ వెంట ఉంటే ఐనా రాజకీయంగా తమ సామాజిక వర్గానికి గుర్తింపు లభిస్తుందని ఆశపడితే ఇప్పుడు కూడా



తమకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షులు పలుమారు సంతోష్‌యాదవ్ మాట్లాడుతూ....గత అసెంబ్లీ ఎన్నికల్లో యాదవ సామాజిక వర్గం పూర్తిగా ఏకపక్షంగా పొన్నం వెంట నిలబడి భారీ మెజారిటే ధ్యేయంగా కృషి చేసి గెలిపించుకున్నామన్నారు అంతే కాకుండా ఆ మల్లన్న దేవుని దీవాణార్థి వల్ల మంత్రి కావడం మాలో చాలా ఆశలు చిగురించాయి కానీ మంత్రి పొన్నం ప్రభాకర్ తమ కృషిని గుర్తించి నామినేటెడ్ పదవులలో యదవులకు న్యాయం చేస్తారని అనుకుంటే తమను విస్మరించారనిఅన్నారు. కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ప్రకటించిన కమిటీలో ఒక్కటంటే ఒక్కటైన యదవులకు కేటాయించకుండా యదవులను చిన్న చూపు చూశారని ఆవేదన వ్యక్తంచేశారు. యదవులను కేవలం ఓటర్లుగా చూసే విధానాన్ని పొన్నం హయాంలో నైనా స్వస్తి పలకాలని అన్నారు. ఈ ధోరణి ఇలానే కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా ప్రభుత్వ పథకాలలో,పార్టీ పదవులలో ,వివిధ నామినేటెడ్ పదవులలో యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బండ వెంకట స్వామి యాదవ్ ఉపాధ్యక్షులుఆవుల మల్లేష్ యాదవ్ కార్యదర్శి తాడిశెట్టి దయనంద్ యాదవ్ కోశాధికారి మల్లేష్ యాదవ్కార్యవర్గ సభ్యులు,పెద్దలు లెంకల సంపత్ యాదవ్,లింగం యాదవ్,మహేందర్ యాదవ్, కాయిత నాగరాజు యాదవ్,రాజు యాదవ్,మని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ప్రజా భూమి ప్రతినిధి, చిన్న శంకరంపేట:**

చిన్న శంకరంపేట మండలం జంగారై సొసైటీ ఆధ్వర్యంలో జంగా రాయి, చందాపూర్, గవలపల్లి, అంబాజీపేట, కొరివి పల్లి, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్యామ్‌లు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320 బీ గ్రేడ్ రకానికి 2300 క్వింటాలకు చెల్లించడం జరుగుతుందన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు. రైతులు పండించిన ప్రతి చివరిగింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్యామ్, సొసైటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, సీఈవో బాలకిష్టయ్య, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు



**ప్రజా భూమి ప్రతినిధి, చిన్నశంకరంపేట, :**

చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్ నుండి నార్సింగి మండలం శేరిపల్లి వరకు కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయి. దీంతో బుధవారం పంచాయతీరాజ్ డీఈ పాండు రంగారెడ్డి, ఏఈ విజయ్ కుమార్ రోడ్డును పరిశీలించి రోడ్డు కొలతలను వేసి, కల్వర్ట్‌ల పొడవు వెడల్పు కొలతలను తీసుకున్నారు. అదేవిధంగా కొరివిపల్లి పంచాయతీ పరిధిలో ని మీడియా తండాకు బీటు రోడ్డు వేసేందుకు సర్వే నిర్వహించారు. డీఈ పాండురంగా రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే బీటీ రోడ్డుకు మంజురైన నిధులతో పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోతరాజు మనోజ్ కుమార్, ప్రభాకర్, పుల్లారావు, మల్లేశం, నర్సింహులుగౌడ్, బాలకృష్ణగౌడ్, తాళ్ల కృష్ణగౌడ్, లక్ష్మి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజా భూమి ప్రతినిధి, దౌల్తాబాద్:**

ఖరీఫ్ సీజన్ వడ్ల కొనుగోళ్ళ కోసం మండల వ్యాప్తంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు గురువారం ప్రారంభించనున్నట్లు ఏపీఎం యాదగిరి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల వరకు సూరంపల్లి, ముత్యంపేట, ముబారాస్ పూర్, హైమద్‌నగర్, మల్లేశంపల్లి, మహమ్మద్ షాపూర్, ఇందుప్రియాల్, చెట్ల నర్సంపల్లి, గొడుగుపల్లి, కోనాయిపల్లి, ఉప్పరపల్లి, గువ్వలేగి గ్రామాల్లో కొనుగోలు కేంద్రంలో ప్రారంభించ

# శేర్‌పల్లి మదిలో ఆ ముగ్గురు..



### అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న
### విద్యార్థులు సన్మానం చేయడం సర్వసాధ్యం
### తల్లిదండ్రులు సన్మానం చేయడం కొత్త వింత
### దౌల్తాబాద్ విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు



**ప్రజా భూమి ప్రతినిధి, దౌల్తాబాద్ :**

ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమే వారి సర్వీసులో అనేక ప్రాంతాల్లో పని చేయాల్సివస్తుందని దౌల్తాబాద్ విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాలలో ఘన సన్మానం చేసి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో రవి, శ్రీనివాస్, విష్ణు వర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్దారని, ఇప్పుడు ఉద్యోగ బదిలీలలో భాగంగా ఇక్కడి నుంచి బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. వారు ఎక్కడ పని చేసిన విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని పని చేసే పాఠశాలలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతున్నామన్నారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులు రవి, శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ శేరిపల్లి పాఠశాలతో విడదీయలేని అనుబంధం ఉందని ఉపాధ్యాయ బృందం అన్నదమ్ములలాగా కలిసి మెలిసి పనిచేయడం జరిగిందన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. విద్యార్థులకు వినయ విధేయత కూడిన విద్యాబుద్ధులు చెప్పి వారి ఎదుగుదలకు కృషి చేయడం జరిగిందన్నారు. ఇక్కడ నుంచి బదిలీ కావడం చాలా బాధాకరంగా ఉందని కానీ ప్రభుత్వ ఉద్యోగిగా బదిలీలు తప్పనిసరి కాబట్టి వెళ్లడం తప్పడం లేదన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమల, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.











## ఈ నెల 30న కర్ణం వెంకటేశం జయంతి వేడుకలు

### రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యుడు నారాయణ

**ప్రజా భూమి ప్రతినిధి, మెదక్ :**

ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభలో సభ్యులు బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్ బ్యూరో సభ్యుడు నారాయణ మాట్లాడుతూ కర్ణం వెంకటేశం సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముదిరాజ్ కులానికి ఎనలేని సేవలు అందించిన కరణం వెంకటేశం సేవలను అందరూ గుర్తించే విధంగా ఆయన జయంతి వేడుకలు ఈ నెల 30న మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తుండగా ఉమ్మడి మెదక్ జిల్లా లోని ముదిరాజ్ ప్రేమికులు, అభిమానులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గోపాల కృష్ణ, ముదిరాజ్ కరణం వెంకట రవీందర్, ముదిరాజ్ కరణం వెంకట చంద్రశేఖర్, ముదిరాజ్ కరణం శాంత, ముదిరాజ్ కన్నం గారి స్వరూప, ముదిరాజ్ నాగభూషణం, నర్సాపూర్ మండల మండల అధ్యక్షులు పొన్నయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. రైతులకు నష్టం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్





**ప్రజా భూమి ప్రతినిధి, మెదక్:**


కష్టపడి రైతులు పండించిన పంట అకాల వర్షానికి ధాన్యం తడిసి నష్టపోతున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రం మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులు ఆరబోసిన కల్లాలను బీజేపీ నాయకులు సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల పండించిన పంటను కోత కోసి ధాన్యం ఆరబోసి తరుణంలో అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్ద అయిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న ఉద్దేశంతో రైతులకు మద్దతు ధరను పెంచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఎన్నో హామీలు ఇచ్చి రైతులకు బోనస్ కూడా ఇస్తానని చెప్పి ప్రగల్భాలు చెప్పిందన్నారు. ఈ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా కొనుగోలు సెంటర్లను వెంటనే ప్రారంభించి, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి టాపర్లను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, బీజేపీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, సీనియర్ నాయకులు రవీందర్, ఓబీసీ మోర్చా నాయకులు నాయకులు శివ, సన్నీ పాల్గొన్నారు.

# అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజాభూమి ప్రతినిధి, వికారాబాద్:**

అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అటవీ భూములు, రెవెన్యూ భూములకు సంబంధించి అధికారులు జాయింట్ తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు. మండలాల వారిగా అస్సైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేయాలని, పూర్తిస్థాయిలో తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఏడీ సర్వే ల్యాండ్ అధికారి రాంరెడ్డి, ఆర్డీవో వాసుచంద్ర, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





**మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి...**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలోని ఆయా మండలాల వైద్యాధికారులు ఎంపీడీవోలను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఎంపీడీవోలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీడీవోలు, వైద్యాధికారులను ఉద్దేశించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు సౌకర్యవంతంగా సేవలు అందించేందుకు కావాల్సిన మౌలిక వసతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ గురించి అనేక సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్లాబ్‌పై నీరు నిలవడం, స్లాబ్ నుండి నీరు లీక్ కావడం, పగుళ్లు, ఇతర సివిల్ పనులు ఏవైనా చేయించాల్సిన అవసరం ఉంటే, నీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థలో సమస్యలు ఉన్నట్లయితే వాటి రిపేరు కోసం వెంటనే ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు కావాల్సిన కనీస సౌకర్యాలైన వీల్ చైర్స్, పేషంట్ వెయిటింగ్ ఏరియాలో కుర్చీలు, ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నట్లయితే తెలియచేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏవైనా ఎలక్ట్రికల్ రిపేర్స్ ఉంటే చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, హాలోజన్ లైట్లు డీఆర్డీవో కార్యాలయం నుండి తీసుకోవాలని సూచించారు. ఇతర ఏ విధమైన సివిల్ వర్క్స్, కార్పెంటర్ వర్క్స్ ఉన్నట్లయితే అన్ని పనులకు సంబంధించిన ఎస్టిమేషన్లను ఎంపీడీవోలకు గాని లేదా కలెక్టరేట్ లో గాని అందజేయాలని ఆదేశించారు. ఈ జూమ్ మీటింగ్‌లో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# డిజిటల్ సర్వేపై పునరాలోచించాలి

## రాష్ట్ర అడహక్ కమిటీ చైర్మన్ బాదావత్ రాజ్‌కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వే పట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని రాష్ట్ర వ్యవసాయ ఏఈవోల అడహక్ కమిటీ చైర్మన్ బాదావత్ రాజ్‌కుమార్ కోరారు. 167 మంది వ్యవసాయ ఏఈవోలను ప్రభుత్వం తొలగించిన సందర్భంగా వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర ఏఈవోల అడహక్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నగరంలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్, కమిషనర్ కార్యాలయం వద్ద ఏఈవోలు పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. అనంతరం బుధవారం సాయంత్రం శామీర్‌పేట మండలం తూంకుంటలోని మొగుళ్ళ వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏఈవోల అడహక్ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 167 మంది ఏఈవోలపై ప్రభుత్వం వేసిన సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ఇతర రాష్ట్రాల్లో ఏజెన్సీలతో పంటల సర్వే నిర్వహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అందుకు బిన్నంగా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదానం



**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట :**

శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అన్న ప్రసాదం వితరణ చేపట్టారు. బుధవారం శామీర్‌పేట మండలం తూముకుంట మున్సిపల్ ఉప్పర్‌పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కొంపల్లికి చెందిన చెన్నమనేని సత్యరావు వారి కుటుంబ సభ్యులు, అల్వాల్ ప్రాంతానికి చెందిన మన్యం సీతారామయ్య, వెంకటరజని దంపతులు వారి కుటుంబ సభ్యులు నాగలక్ష్మి, ప్రసన్నలు అన్న ప్రసాదం వితరణ చేశారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట:**

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అలియాబాద్ విద్యుత్ ఏఈ వెంకటనారాయణ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లక్ష్మాపూర్ సబ్ స్టేషన్‌లో లక్ష్మాపూర్ పీడర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లక్ష్మాపూర్ గ్రామంతో పాటు వ్యవసాయ పొలాలకు, లక్ష్మాపూర్ తండాకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.



# సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజాభూమి ప్రతినిధి, నార్సింగి :**

నార్సింగి మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మహిళలపై దాడులు, మహిళల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై దాడులు, వరకట్న వేధింపులు, ట్రాఫిక్ నిబంధనలు, నూతన చట్టాల అమలుపై మాటలు, ఆటలతో చైతన్యం కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనం నడపడం, రాంగ్ రూట్లో నడపడం వల్ల ప్రమాదానికి గురైతే ప్రమాద భీమా చేసుకుని ఉన్నా భీమా డబ్బులు రావని తెలిపారు. చట్టాలు ప్రజల రక్షణ, మేలు కొరకు చేశారని అధిగమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అందరూ మత్తు పదార్థాల వాడకం నుంచి దూరంగా ఉండాలని, అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదన్నారు. నూతన చట్టాలు అమలులోకి వచ్చాయని, నూతన చట్టాలు కఠినంగా ఉన్నాయని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు పడతాయని, పాత చట్టాల ప్రకారం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండేదని, నూతన చట్టాలతో మార్పు వచ్చిందని, నేరస్తులకు లాఠీ పోలీసులని తెలిపారు. సైబర్ నేరాలకు మూలం అత్యాశ, అజ్ఞానమని, ఎవ్వరూ డబ్బులు ఊరకే ఇవ్వరని, ఆశ పడితే మోస పోతామని అన్నారు. ఫోన్ పై వచ్చిన ఎలాంటి లింకులను ఓపెన్ చేయకూడదని, బ్యాంకు, ప్రభుత్వ శాఖల వారు ఫోన్‌కు ఎలాంటి లింకులు పంప రని గుర్తుంచుకోవాలన్నారు. ఒకే వేల సైబర్ మోసాలకు గురైతే 1930 పై తక్షణమే ఫిర్యాదు చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. పోలీసులు ఇరవై నాలుగు గంటలు ప్రజల రక్షణ కోసం పాటు పడతారని, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సూచన ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, స్వామి, అజహరుద్దీన్, రాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు

## తహశీల్దార్ వెంకట నర్సింహారెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి, శామీర్‌పేట:**

అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ వెంకట నర్సింహారెడ్డి హెచ్చరించారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ పరిధిలో ఈ నెల 18న రాత్రి అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారని సమాచారం మేరకు తహశీల్దార్ వెంకట నర్సింహారెడ్డి ఆదేశానుసారం రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. రెవెన్యూ అధికారులను చూసిన మట్టి తవ్వకందారులు టిప్పర్ లారీతో సహా పారిపోవడానికి ప్రయత్నించారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది వారిని పట్టుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీ బేరింగ్ నెంబర్ టిఎస్ 08 యు డి 2669 లారీని శామీర్ పేట పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు. అలాగే మంగళవారం రాత్రి మూడుచింతలపల్లి మండలం అద్రాస్ పల్లిలో ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్ లారీని పట్టుకొని రూ. 10 వేల జరిమానాను విధించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకట్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన, అక్రమంగా మట్టి తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అద్రాస్ పల్లి గ్రామ పరిధిలో అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సరస్వతి ఆదేశాల మేరకు వీఆర్ఏలు పట్టుకొన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీ యజమానికి కి పది వేల రూపాయల జరిమాన విధించినట్లు ఆర్ఐ సరస్వతి చెప్పారు.

# పాము పొడ తెగుళ్ళు గుర్తించాం



**ప్రజాభూమి ప్రతినిధి, నార్సింగి:**

నార్సింగి మండల పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరి పంటలో తీవ్రంగా తెగుళ్ళు గుర్తించామని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు. పాము, పొడ, ఎండు తెగుళ్ళు గుర్తించామని వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తూ పాలు పోసుకునే దశలో చెన్లో పడిపోయిన పంటకు, ముందుగా పొలంలో నుంచి నీరు తీసి ఆర బెట్టుకోవాలని, పడిపోయిన వరి దుబ్బలను లేపి దుబ్బను కట్టుకోవాలన్నారు. అనంతరం వాలిడామైసిన్ 2 మిల్లి లీటరు, 1 ఎమ్.ఎల్ ప్రోఫీకోనజోల్ లేదా హెక్సకోనజోల్ 2 ఎమ్.ఎల్ లీటరు నీటితో కలిపి మందు పిచికారి చేయాలని వివరించారు. వరి కోతకు వచ్చిన పైరును దుబ్బలుగా కట్టుకుని నిద్రా వ్యవస్థలో లేని పైరు మొలక వచ్చే అవకాశం ఉన్నందున, కనుక 5 శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. పై విషయాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు.

# గజ్జలకు ఘన సన్మానం



**ప్రజాభూమి ప్రతినిధి, దౌల్తాబాద్ :**

దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జల కనక రాజు దౌల్తాబాద్ నూతనంగా ఎంఈవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కేంద్రమైన వనరుల కేంద్రంలో బుధవారం టీఆర్ఎస్ఎంఏ ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన విద్యాధికారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో మండలాల అధ్యక్షుడు జంగం శంకర్, కర్ల పురుషోత్తం, రజిత తదితరులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ పాత్ర పోషించా: సమంత



సమంత వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'. నవంబరు 7 నుంచి ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' (Amazon Prime Video)లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో పాల్గొన్న సమంత తాజాగా మరో మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. సిరీస్‌లో పోషించిన హనీ పాత్ర తన జీవితానికి దగ్గరైందని తెలిపారు.

**'సిటాడెల్'.. కథ వినగానే సమంత గుర్తుకు వచ్చింది: వరుణ్ ధావన్**

''హనీ పాత్ర గురించి దర్శకులు చెబుతున్నప్పుడే నా జీవితానికి దగ్గరగా ఉండబోతుందని అర్థమైంది. నా లైఫ్‌లో చోటు చేసుకున్న పలు ఘటనలు ఆ రోల్‌తో ముడిపడి ఉండడం ఆశ్చర్యం కలిగించింది. ఆ అనుభవాన్ని, ముఖ్యంగా బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ క్యారెక్టర్ ప్లే చేశా. సిరీస్‌లో హనీ కూడా క్లిష్ట పరిస్థితుల్లో తానేంటో తెలుసుకుని, తిరిగి పుంజుకుంటుంది. అయితే ముందుగా ఈ సిరీస్‌ను తిరస్కరించాలనుకున్నా. మయోసైటిస్‌తో బాధపడుతున్న సమయంలోనే ఈ సిరీస్‌ను ఆఫర్ చేశారు దర్శకులు రాజ్, డీకే. దాంతో, నటించలేనని వారికి చెప్పా. కానీ, వారు అంగీకరించలేదు. నేను కోలుకునే వరకూ ఎదురుచూస్తామన్నారు. నేను వేరే హీరోయిన్స్‌ను ఎంపిక చేసుకోమని సూచించినా నా కోసమే వారు వెయిట్ చేశారు'' అని తెలిపారు.





# ఆయన వల్లే సాహిత్యంపై ప్రేమ పుట్టింది: ప్రభాస్

సిరివెన్నెల సీతారామశాస్త్రి వల్లే సినీ సాహిత్యంపై తనకు ప్రేమ పుట్టిందని నటుడు ప్రభాస్ అన్నారు. గతంలో తాను నటించిన 'వర్షం' పాటలతో అది మొదలైందని తెలిపారు. 'నా ఉచ్ఛ్వాసం కవనం' కార్యక్రమం 23వ ఎపిసోడ్‌కు ప్రభాస్ ముఖ్య అతిథిగా హాజరై, సిరివెన్నెలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దివంగత సీతారామశాస్త్రి సాహిత్యాన్ని భావితరాలకు తెలియజేయాలనే కృషిలో భాగంగా 'ఈటీవీ' సౌజన్యంతో 'శ్రుతి లయ ఫౌండేషన్ అమెరికా', 'కీర్తన అకాడెమీ ఆఫ్ మ్యూజిక్' సంయుక్త సమర్పణలో రామ్ చెరువు నిర్మాణ సారథ్యంలో ప్రారంభమైన కార్యక్రమం ఇది. గాయకుడు, సంగీత దర్శకుడు పార్థసారథి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా కొత్త ఎపిసోడ్ ఓటీటీ 'ఈటీవీ విన్'లో బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఆదివారం ఉదయం 9:30 గంటలకు 'ఈటీవీ'లో ప్రసారం కానుంది.

**ఆ మూవీ సెట్స్‌లోనే మీట్ అయ్యాం**

''నా తొలి సినిమా 'ఈశ్వర్'లోని మొదటి పాట (అమీర్‌పేటకు)ను సిరివెన్నెల రాశారు. అందులోని 'కొత్త వానలోని ఈ మట్టి సువాసనని ఏ అంగడి అమ్ముతుందిరా' లైన్ నాకు బాగా ఇష్టం. ఆయన పని చేసిన తొలి చిత్రం 'సిరివెన్నెల' పాటలు వినేవాడినిగానీ అప్పట్లో అర్థమయ్యేవి కావు. ఏ సినిమా పాటలైనా లిరిక్స్ పట్టించుకునేవాడిని కాదు. 'వర్షం' సినిమాకి పని చేసే సమయంలో సీతారామశాస్త్రి వల్ల సాహిత్యంపై ప్రేమ కలిగింది. ఆ మూవీ సెట్స్‌లోనే తొలిసారి ఆయన్ను కలిశా. 'మెల్లగా కరగనీ' పాటను రాసిన ఆయన దాన్ని పాడి వినిపించారు. అది ఫేవరెట్‌గా మారింది. అందులోని 'ఈ వర్షం సాక్షిగా' లైన్‌కంటే ముందు 'ఐ లవ్ యూ శైలజ' అంటూ సాగే లైన్‌తో సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ట్యూన్ చేశాడు'' అని తెలిపారు.

**అది నా అదృష్టం**

''అదే సినిమాలో 'లంగా వోణీ' పాటను అద్భుతంగా రాశారు. రొమాంటిక్ గీతాల విషయంలోనూ ఆయన పరిధి దాటేవారు కాదు. శ్రోతలు, గాయకులు.. ఇలా ఎవరికీ ఇబ్బంది లేకుండా చూసుకునేవారు. శాస్త్రి గారు ఎంత బాగా రాశారో చూడండంటూ నాకు తెలిసిన వారందరికీ పాటలు వినిపించేవాడిని. 'పౌర్ణమి' చిత్రం కోసం ఆయన రాసిన 'మువ్వలా నవ్వకలా' గీతాన్ని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పాటలో నేను నటించడం నా అదృష్టం'' అని ప్రభాస్ పేర్కొన్నారు. రెండో భాగం వచ్చే వారం విడుదల కానుంది.

# సినిమాతో మళ్లీ ఎలా ప్రేమలో పడాలి?... ఆ సమయంలో నా ఆలోచన అదే: సూర్య

సూర్య హీరోగా శివ తెరకెక్కించిన చిత్రం 'కంగువా'. దిశాపటానీ కథానాయిక. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకున్న ఈసినిమా నవంబర్ 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సూర్య ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హాలీవుడ్ రేంజ్ మూవీ చేయాలని తాను ఎప్పటినుంచో అనుకుంటున్నానని అన్నారు. 'కంగువా'తో తన ఆశ నెరవేరిందని చెప్పారు. 'సూరారై పోట్రు' కంటే ముందు కెరీర్ పరంగా తాను నిరాశకు గురైనట్లు తెలిపారు. ''సూరారై పోట్రు' (ఆకాశమే నీ హద్దు) కంటే ముందు కెరీర్ పరంగా నేను కాస్త నిరాశకు గురయ్యా. నా ఇమేజ్ ఎలా మార్చుకోవాలి? సినిమాతో మళ్లీ ఎలా ప్రేమలో పడాలి? తిరిగి కెమెరా ఎదుట సంతోషంగా ఎలా ఉండగలను? అని ఎంతో ఆలోచించా. అలాంటి సమయంలో సుధా కొంగర 'సూరారై పోట్రు'తో నన్ను సంప్రదించారు. నిజంగా అది నా అదృష్టం'' అని సూర్య చెప్పారు. ''బ్రేవ్ హార్ట్', 'లార్డ్ ఆఫ్ ది రింగ్స్', 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' వంటి హాలీవుడ్ చిత్రాలను ఇష్టపడుతుంటాం. వాటిని చూసి ఆశ్చర్యానికి గురైన సందర్భాలు ఉన్నాయి. అలాంటి సినిమాలు మనం ఎప్పుడు తెరకెక్కిస్తాం? అని ఆలోచిస్తోన్న సమయంలో శివ ఒక వినూత్న ఆలోచనతో నన్ను సంప్రదించాడు. వందేళ్లు వెనక్కి వెళితే ఎలా ఉంటుంది? అప్పట్లో మన వాళ్లు ఎలా జీవించారు? వారికి ఎదురైన కష్టాలు ఏమిటి? అనే అంశాలను స్క్రీన్‌పైకి తీసుకువస్తే బాగుందని చెప్పాడు. ఆ విధంగా మా సినిమా పట్టాలెక్కింది'' అని తెలిపారు. శివ గొప్ప దర్శకుడని.. తాను అనుకున్న కథను అద్భుతంగా తెరకెక్కిస్తాడని ఆయన చెప్పారు. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో శివ ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నట్లు సూర్య తెలియజేశారు. అనంతరం బాబీ దేవోల్ మాట్లాడుతూ.. ''సూర్యకు నేను అభిమానిని. శివతో నాకు పెద్దగా పరిచయం లేదు. ఈ సినిమా విషయంలో ఆయన నన్ను సంప్రదించినప్పుడు.. ఈ ప్రాజెక్ట్ చేసినందుకు మీరు తప్పకుండా సంతోషంగా ఫీలయ్యేలా చేస్తానని మాటిచ్చారు. చెప్పినట్టుగానే ఆయన అద్భుతంగా దీనిని తీర్చిదిద్దారు'' అని తెలిపారు.



# వీడియో వైరల్.. ఇక అలాంటి పాత్రలు వద్దని నిర్ణయించుకున్నా: సాయి పల్లవి

మనసుని హత్తుకునే పాత్రలతో తరచూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి సాయిపల్లవి. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'అమరన్'. త్వరలో ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. గ్లామరస్ పాత్రలు చేయకపోవడంపై ఆమె స్పందించారు. ఓ సంఘటన తర్వాత తాను కావాలనే ఆ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ''సినిమాల్లోకి రాకముందు వైద్య విద్య కోసం జార్జియా వెళ్లా. అక్కడ టాంగో డ్యాన్స్ నేర్చుకున్నా. డ్యాన్స్ కోసం ప్రత్యేకంగా ఒక కాస్ట్యూమ్ ఉంటుంది. సౌకర్యంగా ఫీలయ్యాకే ఆ డ్యాన్స్‌లో శిక్షణ తీసుకున్నా. కొంతకాలానికి 'ప్రేమమ్'లో అవకాశం రావడంతో సినిమాల్లోకి అడుగుపెట్టా. ఆ సినిమా విడుదలయ్యాక.. టాంగో డ్యాన్స్ వీడియోను పలువురు నెటిజన్లు సోషల్‌మీడియాలో వైరల్ చేశారు. నెగటివ్ కామెంట్స్ చేశారు. అవి నన్నెంతో బాధించాయి. సినిమాల్లో శరీరం కనిపించేలా దుస్తులు వేసుకోకూడదని అప్పుడు నిర్ణయించుకున్నా. రాను రాను అది ఒక నియమంలా మారిపోయింది. దానివల్ల సినిమా అవకాశాలు తగ్గాయా? అంటే చెప్పలేను. కానీ, నా యాక్టింగ్ స్కిల్స్‌పై నమ్మకం ఉంచి వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటున్నా. మనసుకు నచ్చిన పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నా'' అని సాయిపల్లవి చెప్పారు. 'ప్రేమమ్' అవకాశం వచ్చినప్పుడు తొలుత తను అంగీకరించలేదని అన్నారు. దర్శకుడు ఆల్ఫోన్స్ పుత్రేన్ ఒప్పించడంతో చివరకు అంగీకరించానని ఆమె తెలిపారు. ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథను ఆధారంగా చేసుకుని 'అమరన్' తెరకెక్కింది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించారు. శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించారు. కమల్ హాసన్ నిర్మించారు. అక్టోబర్ 31న ఇది విడుదల కానుంది.



printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)